పోక్సో కేసులో నిందితుడికి 20 ఏళ్ల జైలు

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

పోక్సో కేసులో నిందితుడికి 20 ఏళ్ల జైలుశిక్షతోపాటు రూ.10వేల జరిమానాను హైదరాబాద్ నాంపల్లి స్పెషల్ సెషన్ కోర్టు విధించింది. శుక్రవారం నగర సివి సివి ఆనంద్ తెలిపిన వివరాల ప్రకారం.. నానమ్మ వద్ద చదువుకుంటున్న ఓ బాలిక పాఠశాలకు సెలవులు రావడంతో 2018 ఏప్రిల్‌లో సికింద్రాబాద్‌లో నివాసముందే తండ్రి వద్దకు వెళ్లింది. బాలిక ఇంట్లో డ్రెస్ మార్చుకుంటున్న సమయంలో అక్కడే నివాసముంటున్న చింతాల మాణిక్యరావు దొంగచాటుగా ఫొటోలు, వీడియోను తీశాడు. వాటిని అడ్డుపెట్టుకుని బాలిక పట్ల అసభ్యకరంగా ప్రవర్తించాడు. తాను చెప్పినట్టు వినకుంటే ఫొటోలను యూట్యూబ్, ఫేస్‌బుక్‌లో పెడతానని బెదిరించి లైంగిక దాడి చేశాడు. విషయం ఎవరికైనా చెబితే బాలిక తండ్రిని, సోదరుడిని చంపేస్తానంటూ హెచ్చరించాడు. సెలవులు పూర్తికావడంతో బాలిక నానమ్మ వద్దకు వెళ్లిపోయింది. బాలిక ప్రవర్తనలో మార్పు రావడంతో నానమ్మ ఆరా తీసింది. విషయం చెప్పడంతో చిలకలగూడ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. నిందితునిపై అప్పట్లో ఎస్ఐ కె.వెంకట్‌రెడ్డి పోక్సో చట్టం కింద కేసు నమోదు చేసి అరెస్టు చేశారు. బాధితురాలిని భరోసా సెంటర్‌కు తరలించారు. ఎసిపి పి.వెంకటరమణ ఆదేశాలతో కేసును ఎస్ఐ అన్ని కోణాల్లో దర్యాప్తు చేశారు. నాంపల్లి కోర్టులో ఛార్జ్‌షీట్ వేశారు. అన్నికోణాల్లో విచారించిన స్పెషల్ సెషన్ న్యాయమూర్తి టి.అనిత నిందితుడికి జైలు శిక్షతోపాటు జరిమానా విధించారు.

IN THE COURT OF THE HON'BLE I ADDITIONAL DISTRICT AND SESSIONS JUDGE, YADADRI-BHONGIRI DISTRICT, AT ::BHONGIRI
O.S.NO.29 OF 2023
BETWEEN:
GUGULOTHU PANDU And others ... PLAINTIFFS
A N D
K.KRUPAKAR REDDY And another ... DEFENDANTS
To
D-1 K.KRUPAKAR REDDY, S/o Dharma Reddy, Aged about 64 years, Occ: Business, R/o H.No.3-12-16/C, Ganesh Nagar, Ramanthapur, Hyderabad.
D-2 K.V.V.SATYANARAYANA REDDY, S/o Ramakrishna Reddy, Aged about 59 years, Occ: Business, R/o Plot No.12, Road No.6, Ramakrishna APTS, Habsiguda, Hyderabad.
D-3 KARRI LALITHA REDDY, W/o K.V.V.Satyanarayana Reddy, Aged about 52 years, Occ: Housewife, R/o Plot No.12, Road No.6, Ramakrishna APTS, Habsiguda, Hyderabad.
D-5 G.BHARATAMMA, W/o Sathi Reddy, Aged about 67 years, Occ: Housewife, R/o Karimguda Village, Keesara Mandal, Ranga Reddy District.
D-6 E.NEELIMA, W/o Janardhan Reddy, Aged about 44 years, Occ: Housewife, R/o H.No.3-12-16/C, Ganesh Nagar, Ramanthapur, Hyderabad.
NOTICE
The Plaintiffs had filed the above suit for Cancellation of Documents against the Defendants herein including you. The Hon'ble Court was pleased to order for publication of this notice for your appearance in the above suit and the matter is posted to 13.10.2023 at 10.30 a.m. and therefore you may appear before this Hon'ble Court either personally or through your authorized counsel or otherwise the matter will be adjudicated in due process of Law. Hence, this Notice.
[BY ORDER OF THE COURT]
Sd/- CHEEDELLA VENKAT RAMAN, RAMESH BHUPATHI, G.MOHANA SAI BABA, SURESH GOUD,
Advocates
H.No.2-2-647/182/A/32, 1ST Floor, Azam Complex, Shivam Road, Baghamberpet, Hyderabad-013.
Cell: 98480 21938

అభ్యర్థుల ఎంపికలో 'హస్తం' కుస్తీ

- నోటిఫికేషన్ సమీపిస్తున్నా గప్‌చుప్
- వలసలపైనే వేచి చూసే ధోరణి
- అభ్యర్థుల వడపోతలో కుదరని ఏకాభిప్రాయం
- ఉమ్మడి మెదక్ జిల్లాలో తేలని ఎంపిక

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

అభ్యర్థుల ఎంపికలో హస్తం నేతలు కుస్తీ పడుతున్నారు. ఎన్నికల నోటిఫికేసన్ విడుదలయ్యే సమయం సమీపిస్తున్నా కనీసం తొలి జాబితా కూడా ప్రకటించలేదు. అభ్యర్థుల వడపోతలో ఏకాభిప్రాయం కుదరక ఢిల్లీ పెద్దల చుట్టూ తిరుగుతున్నారు. వలసలపైనే కాంగ్రెస్ అధిష్టానం వేచి చూసే ధోరణి అవలంబిస్తోంది. బిఆర్ఎస్ అభ్యర్థులు మాత్రం జనంలోకెళ్లి ప్రచారం చుట్టేస్తున్నారు. పదకొండు స్థానాల్లో కనీసం సగం సీట్లల్లో కూడా ఏకాభిప్రాయం రాలేదని ఆ పార్టీ నేతలే అంటున్నారు. టికెట్ వస్తుందో..? రాదో..? అనే స్పష్టత రాకపోవడంతో ఆశావహులు సైతం ప్రజల్లోకి వెళ్లలేకపోతున్నారు. పార్టీ కార్యక్రమాలు చేసేందుకు కూడా వెనకాడుతున్నారు.

ఉమ్మడి మెదక్ జిల్లాలో కాంగ్రెస్ పార్టీకి సంస్థాగతంగా పట్టుంది. పేరుగాంచిన నాయకత్వం కూడా ఉంది. డిప్యూటీ మాజీ సిఎంగా పని చేసిన దామోదర రాజనర్సింహా ఎఐసిసి సభ్యులుగా ఉండగా.. టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్‌గా సంగారెడ్డి ఎమ్మెల్యే తూర్పు జగ్గారెడ్డి, మాజీ మంత్రులు డాక్టర్ చంద్రశేఖర్, గీతారెడ్డిలాంటి ఉద్దండు నాయకులున్నారు. మాజీ ఎంపి పొన్నం ప్రభాకర్ కూడా ఇదే జిల్లా నుంచి పోటీ చేసేందుకు సిద్ధమవుతున్నారు. మరో ఇద్దరు ముగ్గురు మాజీ ఎమ్మెల్యేలు, యువ నాయకులు సైతం వచ్చే ఎన్నికల్లో పోటీకి సమాయత్తమవుతున్నారు. బిఆర్ఎస్ పార్టీకి బలమైన ప్రత్యర్థిగా ఉన్న కాంగ్రెస్ పార్టీలో క్యాడర్ ఐక్యత ఉన్నప్పటికీ లీడర్ల అనైక్యతే ప్రధాన సమస్యగా ఉందనేది ఆ పార్టీ శ్రేణులు చెబుతున్న మాట.

కుదరని ఏకాభిప్రాయం

ఉమ్మడి మెదక్ జిల్లాలో సగం సీట్లకు ఇద్దరు చొప్పున దరఖాస్తు చేశారు. వారిలో ఒకరిని ప్రకటిస్తే ప్రజల్లోకెళ్లి వెళ్లి ప్రచారం చేసుకుంటామాని ఆశావాహులు అభిప్రాయపడుతున్నారు. పటాన్‌చెరు నియోజకవర్గం టికెట్ కోసం కాట శ్రీనివాస గౌడ్, గాలి అనిల్‌కుమార్ దరఖాస్తు చేశారు. వీరిలో ఒకరిని ఎంపిక చేసే విషయంలో సిగపట్లు పడుతున్నారు. వీరిని కాదని బిఆర్ఎస్ నుంచి ఓ యువ నాయకుడిని చేర్చుకుని టికెట్ ఇవ్వాలని అధిష్టానం పెద్దలు ఆలోచిస్తున్నట్టు తెలుస్తోంది. నారాయణఖేడ్‌లో మాజీ ఎంపి సురేష్ షెట్కర్, సంజీవరెడ్డి నువ్వా నేనా అన్నట్టు ప్రయత్నిస్తున్నారు. వీరిలోనూ ఒకరిని ఫైనల్ చేసే విషయంలో సఖ్యత కుదర్లేదు. ఎస్‌సి రిజర్వుడ్ జహీరాబాద్ టికెట్ కోసం మాజీ మంత్రి డాక్టర్ చంద్రశేఖర్ బిజెపిని వీడి కాంగ్రెస్‌లో చేరారు. ఆయనకు టికెట్ ఇచ్చే యోచనలో అధిష్టానం ఉండగా.. స్థానిక నాయకులు వ్యతిరేకిస్తున్నట్టు తెలిసింది. అందోల్‌లో దామోదర రాజనర్సింహా, ఆయన కూతురు త్రిష దరఖాస్తు చేశారు. ఇద్దరిలో ఎవరు బరిలో దిగితే గెలుపుకు అవకాశాలుంటాయనే లెక్కలేసుకుంటున్నారు.

సంగారెడ్డి సిట్టింగ్ ఎమ్మెల్యే తూర్పు జగ్గారెడ్డి, శంకర్‌రెడ్డి, సంగమేశ్వర్, ముకీం దరఖాస్తు చేశారు. జగ్గారెడ్డికే అవకాశమున్నా ప్రకటించని పరిస్థితి. నర్సాపూర్‌లో గాలి అనిల్, ఆకుల రాజిరెడ్డి, అంజనేయులుగౌడ్ ఇతరులు పోటీ పడుతుండగా ఇక్కడా ఇతర పార్టీల నాయకుల కోసం ఎదురు చూస్తున్నారు. మైనంపల్లి హనుమంతారావు, కొడుకు రోహిత్‌రావు కాంగ్రెస్‌లో చేరడంతో మెదక్ టికెట్ ఇస్తారనే ప్రచారముంది. దీంతో మెదక్ డిసిసి అధ్యక్షులు కంటారెడ్డి తిరుపతిరెడ్డి అసంతృప్తికి గురయ్యారు. మ్యాడం బాలకృష్ణ సైతం పోటీ పడుతున్నారు. దుబ్బాకలో చెరుకు శ్రీనివాసరెడ్డి, కత్తి కార్తిక, గజ్వేల్‌లో మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి, సిద్ధిపేటలో వర్మ, చంద్రం టికెట్ కోసం పోటీ పడుతున్నారు.

వలసల వెంటనే అసమ్మతులు

మైనంపల్లి హనుమంతరావు, రోహిత్‌రావు కాంగ్రెస్‌లో చేరడంతో ఆ పార్టీకి బలం చేకూరనుంది. మరోపక్క నష్టం కూడా అంటున్నారు విశ్లేషకులు. మెదక్‌లో మ్యాడం బాలకృష్ణ, కంటారెడ్డి తిరుపతిరెడ్డి మైనంపల్లి కుటుంబానికి సహరించకపోతే కాంగ్రెస్‌కు లాభం కంటే నష్టమే జరుగుతుందనే చర్చ ఉంది. టికెట్ రాని పక్షంలో అనుచరులతో చర్చించి తన నిర్ణయం ప్రకటిస్తానని కంటారెడ్డి తిరుపతిరెడ్డి చెప్పడంతో మెదక్ జిల్లా కాంగ్రెస్ శ్రేణుల్లో అయోమయం నెలకొంది. పటాన్‌చెరులో కాట శ్రీనివాస్‌కు కాకుండా బిఆర్ఎస్ నాయకుడైన నీలం మధుకు అవకాశం ఇస్తే దామోదర రాజనర్సింహ గ్రూపంతా సహాయ నిరాకరణ చేస్తుందనే చర్చ నడుస్తోంది. జహీరాబాద్‌లో చంద్రశేఖర్ పట్ల కూడా స్థానికంగా వ్యతిరేకత కనిపిస్తోంది. నర్సాపూర్‌లోనూ వలసొచ్చే వాళ్లకే టికెట్ ఇస్తే గాలి అనిల్, రాజిరెడ్డి ఏ మేరకు సహకరిస్తారనే గుసగుసలు వినిపిస్తున్నాయి.

ప్రచారంలో వెనుకంజ

అక్టోబర్‌లో ఎన్నికల నోటిఫికేషన్ వచ్చే అవకాశాలుండడంతో ముందస్తుగానే అభ్యర్థులను ప్రకటించిన బిఆర్ఎస్ ప్రచారంలోకి దించింది. కాంగ్రెస్ పార్టీ మొదట్లో హడావుడి చేసి తొలి జాబితా ప్రకటిస్తున్నామని చెప్పినా కనీసం ముఖ్య నాయకుల పేర్లు కూడా ప్రకటించలేదు. అందోల్‌లో మాత్రం తనకే టికెట్ అనే ధీమాతో దామోదర్ రాజనర్సింహా తన కూతురు త్రిష ద్వారా నియోజకవర్గంలో ప్రచారం చేస్తున్నారు. సంగారెడ్డిలో ఎమ్మెల్యే జగ్గారెడ్డి పండుగలకు వచ్చి పోవడం తప్ప ఎన్నికల క్యాంపెయిన్ మొదలు పెట్టలేదు. మిగతా 9 నియోజకవర్గాల్లో ఆశావాహులెవ్వరూ ప్రజల్లో తిరిగి ప్రచారం చేసుకునే పరిస్థితి లేదు.

ప్రజలను మోసగించేందుకే మోడీ పర్యటన

- విభజన హామీలపై నిర్దిష్ట ప్రకటన చేయాలి : సిపిఎం

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

రాష్ట్రంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ పర్యటన ప్రజలను మోసగించడం కోసమేనని సిపిఎం రాష్ట్ర కమిటీ విమర్శించింది. విభజన సందర్భంగా తెలంగాణకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రధాని మోడీకి రాష్ట్రంలో పర్యటించే అర్హత ఉందా?అని ప్రశ్నించింది. విజ్ఞులైన తెలంగాణ ప్రజలు ఆలోచించాలని విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ప్రధాని మోడీ వచ్చేనెల ఒకటిన మహబూబ్‌నగర్, మూడున నిజామాబాద్ జిల్లాల పర్యటనకు వస్తున్నారని తెలిపారు. ఇది కేవలం ఎన్నికల ప్రచారం కోసమేనని పేర్కొన్నారు. రాష్ట్ర విభజన సందర్భంలో బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ, ములుగులో గిరిజన విశ్వవిద్యాలయం, ఎన్‌టిపిసి నాలుగు వేల మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి, కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ, నిమ్జ్, ఐటిఐఆర్, కృష్ణాజలాల నీటి పంపకం, తెలంగాణకు ఇవ్వాల్సిన మెడికల్ కాలేజీలు, రైల్వేలైన్లు వంటి హామీలను కేంద్ర ప్రభుత్వం ఇచ్చిందని గుర్తు చేశారు. నేటికీ వాటి అమలు ఊసేలేదని విమర్శించారు. అలాగే పోలవరం తరహాలోనే గోదావరి లేదా కృష్ణా నదులపై ప్రాజెక్టులు చేపట్టాలని తెలిపారు. ఇవి కాక మరెన్నో వనరులు తెలంగాణకు రావాల్సి ఉందని పేర్కొన్నారు. కానీ వాటిపై ఎలాంటి నిర్దిష్టమైన కార్యాచరణ లేకుండా రాష్ట్రంలో పర్యటించడం ప్రజలను మోసగించడమేనని తెలిపారు.

IN THE COURT OF THE HON'BLE I ADDITIONAL DISTRICT AND SESSIONS JUDGE, YADADRI-BHONGIRI DISTRICT, AT:BHONGIRI
O.S.NO.25 OF 2023
BETWEEN:
GUGULOTHU CHANDRABANU And others ... PLAINTIFFS
A N D
K.KRUPAKAR REDDY And another ... DEFENDANTS
To
D-1 K.KRUPAKAR REDDY, S/o Dharma Reddy, Aged about 64 years, Occ: Business, R/o H.No.3-12-16/C, Ganesh Nagar, Ramanthapur, Hyderabad.
D-2 K.V.V.SATYANARAYANA REDDY, S/o Ramakrishna Reddy, Aged about 59 years, Occ: Business, R/o Plot No.12, Road No.6, Ramakrishna APTS, Habsiguda, Hyderabad.
D-3 KARRI LALITHA REDDY, W/o K.V.V.Satyanarayana Reddy, Aged about 52 years, Occ: Housewife, R/o Plot No.12, Road No.6, Ramakrishna APTS, Habsiguda, Hyderabad.
D-5 G.BHARATAMMA, W/o Sathi Reddy, Aged about 67 years, Occ: Housewife, R/o Karimguda Village, Keesara Mandal, Ranga Reddy District.
D-6 E.NEELIMA, W/o Janardhan Reddy, Aged about 44 years, Occ: Housewife, R/o H.No.3-12-16/C, Ganesh Nagar, Ramanthapur, Hyderabad.
NOTICE
The Plaintiffs had filed the above suit for Cancellation of Documents against the Defendants herein including you. The Hon'ble Court was pleased to order for publication of this notice for your appearance in the above suit and the matter is posted to 13.10.2023 at 10.30 a.m. and therefore you may appear before this Hon'ble Court either personally or through your authorized counsel or otherwise the matter will be adjudicated in due process of Law. Hence, this Notice.
[BY ORDER OF THE COURT]
Sd/-
CHEEDELLA VENKAT RAMAN, RAMESH BHUPATHI, G.MOHANA SAI BABA,SURESH GOUD,
Advocates
H.No.2-2-647/182/A/32, 1 ST Floor, Azam Complex, Shivam Road, Baghamberpet, Hyderabad – 500 013.
Cell: 98480 21938

యువతలోనూ పెరుగుతున్న గుండె జబ్బులు

- తేలికగా తీసుకోవద్దు
- డాక్టర్ ఆర్ బాలాజీ సూచన



హైదరాబాద్ : దేశంలో గుండె జబ్బుల సంఖ్య నిరంతరం పెరుగుతోందని.. యువతలోనూ గుండెపోటు కేసులు ఎక్కువగా నమోదవుతున్నాయని కార్డియాలజిస్ట్ డాక్టర్ ఆర్ బాలాజీ పేర్కొన్నారు. గుండె జబ్బుల లక్షణాలను సకాలంలో గుర్తించడం ద్వారా బాధితుడి ప్రాణాలను కాపాడవచ్చన్నారు. ఏదైనా పెద్ద ప్రాణాంతక ప్రమాదానికి ముందు శరీరానికి హెచ్చరికలు రావడం ముందుగా దానిని మనం గుర్తుచడం ద్వారా, ఇబ్బంది రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన సూచించారు. "చేతులు, వీపు, మెడ, దవడ లేదా పొట్టలో నొప్పి, చల్లని చెమట, వికారం లేదా మైకము, తక్కువ ఊపిరి మొదలైనవి గుండెపోటుకు ముఖ్య లక్షణాలు. ఛాతీ నొప్పి ఉంటే దానిని తేలికగా తీసుకోవద్దు. తక్షణమే ఇసిజి చేయించుకోవాలి. తద్వారా నొప్పికి ఖచ్చితమైన కారణం తెలుస్తుంది. చాలా అలసటగా అనిపించడం కూడా ప్రమాద లక్షణాలలో చేర్చబడ్డాయి. అదనంగా, పాదాలలో మంటలు, ఉదరం వాపు గుండె వైఫల్యాన్ని సూచిస్తాయి. కావున ఈ లక్షణాలను గుర్తించి, త్వరగా వైద్యునిచే పరీక్షించుకోవడం వలన ప్రాణాలను కాపాడుకోవచ్చు. శరీరంలో మారుతున్న లక్షణాలను సమయానుకూలంగా గుర్తించడం ద్వారా జీవితాన్ని ఆరోగ్యకరంగా ఉంచుకోవచ్చు." అని డాక్టర్ బాలాజీ తెలిపారు.

మరో మూడు రోజుల పాటు వర్షాలు

- వాతావరణ శాఖ

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

రాష్ట్రంలో పలు జిల్లాల్లో మూడు రోజులపాటు భారీ నుంచి అతి భారీ వర్షాలు పడతాయని వాతావరణ శాఖ వెల్లడించింది. ఈశాన్య ప్రాంతాల్లోని తూర్పు, మధ్య బంగాళాఖాతంలో శుక్రవారం అల్పపీడనం ఏర్పడినట్లు హైదరాబాద్ వాతావరణ కేంద్రం ప్రకటించింది. దీనికి అనుబంధంగా ఉన్న ఆవర్తనం సముద్ర మట్టం నుంచి 7.6 కి.మీ ఎత్తు వరకు వ్యాపించిందని తెలిపింది. శుక్రవారం తూర్పు-పశ్చిమ షియర్ జోన్ సుమారుగా 15 ఎన్ అక్షాంశం వెంబడి సగటు సముద్ర మట్టం నుంచి 3.1 -4.5 కి.మీ మధ్య స్థిరంగా కొనసాగుతుందని వెల్లడించింది. అందువల్ల రాష్ట్రంలో రాగల మూడు రోజులపాటు ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. శుక్రవారం సిద్దిపేట, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి, వికారాబాద్, మహబూబ్‌నగర్ జిల్లాల్లో వర్షాలు కురిశాయి. నాలుగు రోజుల పాటు ఆయా జిల్లాల్లో ఎల్లో హెచ్చరికలు జారీచేసింది.

మూడు నుంచి సిఇసి పర్యటన

- అన్ని వివరాలతో సిద్ధంగా ఉండాలి
- ఉన్నతాధికారులకు సిఎస్ ఆదేశం

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

కేంద్ర ఎన్నికల సంఘం రాష్ట్ర పర్యటనకు అన్ని వివరాలతో పూర్తి స్థాయిలో సిద్ధంగా ఉండాలని సిఎస్ శాంతికుమారి అధికారులను ఆదేశించారు. అక్టోబరు 3 నుంచి కేంద్ర ప్రధాన ఎన్నికల కమిషనర్ నేతృత్వంలోని ఇసి బృందం హైదరాబాద్‌లో పర్యటించనుంది. అన్ని జిల్లాల కలెక్టర్లు, పోలీసు అధికారులు, రాష్ట్ర ప్రభుత్వ అధికారులతో సమావేశమై శాసనసభ ఎన్నికల సన్నద్ధతను సమీక్షించనుంది. ఇసి పర్యటన నేపథ్యంలో సీనియర్ అధికారులతో శుక్రవారం సిఎస్ సచివాలయంలో సమావేశమయ్యారు. రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్, సీనియర్ ఐఎఎస్, ఐపిఎస్ అధికారులు సమావేశంలో పాల్గొన్నారు. ఎన్నికల నిర్వహణ కోసం పూర్తి సన్నద్ధతను ఇసికి వివరించాలని చెప్పారు. మరో రెండు నెలల్లో ఎన్నికలు జరగనున్నందున పోలింగ్‌కు సంబంధించిన అంశాలపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని, అన్ని వివరాలను ఏకరూపంగా అందించాలని తెలిపారు. పోలింగ్ కేంద్రాల్లో కల్పించనున్న కనీస వసతుల వివరాలు ఇవ్వాలని సిఎస్ చెప్పారు. వీల్ ఛైర్లను సమకూర్చుకొని పోలింగ్ కేంద్రాల్లో అందుబాటులో ఉంచాలని దివ్యాంగ సంక్షేమశాఖను ఆదేశించారు. ఎఇఆర్ఒ, ఇఆర్ఒ పోస్టుల ఖాళీలను వెంటనే భర్తీ చేయాలని చెప్పారు. సరిహద్దుల్లో ఏర్పాటు చేసిన సమీకృత చెక్ పోస్టుల వివరాలను ఇసికి అందించాలని అధికారులను ప్రధాన కార్యదర్శి అదేశించారు.

6,843 మందికి సీట్ల కేటాయింపు

- నేటి వరకు సెల్ఫ్ రిపోర్టింగ్‌కు గడువు

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

డిగ్రీ ఆన్‌లైన్ సర్వీసెస్ తెలంగాణ (దోస్త్) ఖాళీ సీట్ల భర్తీ కోసం నిర్వహించిన ప్రత్యేక విడతలో 6,843 మంది అభ్యర్థులకు సీట్లు కేటాయించారు. ఈ మేరకు ఉన్నత విద్యామండలి చైర్మన్ ఆర్ లింబాద్రి, విద్యాశాఖ కార్యదర్శి, కళాశాల విద్యాశాఖ కమిషనర్ వాకాటి కరుణ, వైస్ చైర్మన్లు వి వెంకటరమణ, ఎస్‌కె మహమూద్, కార్యదర్శి ఎన్ శ్రీనివాసరావు దోస్త్ ఖాళీ సీట్ల భర్తీ కోసం ప్రత్యేక విడత సీట్లను శుక్రవారం కేటాయించారు. ఇంట్రా కాలేజీ, ప్రత్యేక విడత కౌన్సెలింగ్‌కు సంబంధించిన షెడ్యూల్‌ను ఒక ప్రకటనలో విడుదల చేశారు. దోస్త్ ప్రత్యేక విడతలో 7,040 మంది వెబ్‌ఆప్షన్లు నమోదు చేశారని వివరించారు. మొదటి ప్రాధాన్యత ద్వారా 6,061 మంది, రెండో ప్రాధాన్యత ద్వారా 782 మంది విద్యార్థులు సీట్లు పొందారని తెలిపారు. తక్కువ వెబ్‌ఆప్షన్లు నమోదు చేయడం వల్ల 197 మంది సీట్లు పొందలేకపోయారని పేర్కొన్నారు. సీటు పొందిన విద్యార్థులు ఆన్‌లైన్‌లో సెల్ఫ్ రిపోర్టింగ్ శనివారం వరకు గడువుందని తెలిపారు. సెల్ఫ్ రిపోర్టింగ్ చేయని విద్యార్థులు సీట్లు కోల్పోతారని పేర్కొన్నారు. ఈనెల 30 నుంచి వచ్చేనెల మూడు వరకు దోస్త్ ఇంట్రా కాలేజీ విడత ద్వారా వెబ్ ఆప్షన్లను నమోదు చేయాలని తెలిపారు. వచ్చేనెల నాలుగున సీట్లను కేటాయిస్తామని వివరించారు. కాలేజీల్లో సీట్లు ధ్రువీకరించుకున్న విద్యార్థులకే ఇంట్రా కాలేజీ విడతకు అర్హులని స్పష్టం చేశారు.

IN THE COURT OF THE HON'BLE I ADDITIONAL DISTRICT AND SESSIONS JUDGE, YADADRI-BHONGIRI DISTRICT, AT:BHONGIRI
O.S.NO.28 OF 2023
BETWEEN:
GUGULOTHU BANSI And others ... PLAINTIFFS
A N D
K.KRUPAKAR REDDY And another ... DEFENDANTS
To
D-1 K.KRUPAKAR REDDY, S/o Dharma Reddy, Aged about 64 years, Occ: Business, R/o H.No.3-12-16/C, Ganesh Nagar, Ramanthapur, Hyderabad.
D-2 K.V.V.SATYANARAYANA REDDY, S/o Ramakrishna Reddy, Aged about 59 years, Occ: Business, R/o Plot No.12, Road No.6, Ramakrishna APTS, Habsiguda, Hyderabad.
D-3 KARRI LALITHA REDDY, W/o K.V.V.Satyanarayana Reddy, Aged about 52 years, Occ: Housewife, R/o Plot No.12, Road No.6, Ramakrishna APTS, Habsiguda, Hyderabad.
D-5 G.BHARATAMMA, W/o Sathi Reddy, Aged about 67 years, Occ: Housewife, R/o Karimguda Village, Keesara Mandal, Ranga Reddy District.
D-6 E.NEELIMA, W/o Janardhan Reddy, Aged about 44 years, Occ: Housewife, R/o H.No.3-12-16/C, Ganesh Nagar, Ramanthapur, Hyderabad.
NOTICE
The Plaintiffs had filed the above suit for Cancellation of Documents against the Defendants herein including you. The Hon'ble Court was pleased to order for publication of this notice for your appearance in the above suit and the matter is posted to 13.10.2023 at 10.30 a.m. and therefore you may appear before this Hon'ble Court either personally or through your authorized counsel or otherwise the matter will be adjudicated in due process of Law. Hence, this Notice.
[BY ORDER OF THE COURT]
Sd/- CHEEDELLA VENKAT RAMAN, RAMESH BHUPATHI, G.MOHANA SAI BABA, SURESH GOUD,
Advocates
H.No.2-2-647/182/A/32, 1ST Floor, Azam Complex, Shivam Road, Baghamberpet, Hyderabad-500 013. Cell: 98480 21938

స్వామినాథన్ మరణం వ్యవసాయ రంగానికి తీరని లోటు

- తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి.సాగర్

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

హరిత విప్లవ పితామహుడు, ప్రఖ్యాత వ్యవసాయ శాస్త్రవేత్త ఎం.ఎస్ స్వామినాథన్ మరణం వ్యవసాయ రంగానికి తీరని లోటని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి.సాగర్ అన్నారు. రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పి.జంగారెడ్డి అధ్యక్షతన శుక్రవారం హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఎంఎస్ స్వామినాథన్ సంస్మరణ సభ జరిగింది. టి.సాగర్, సీనియర్ నాయకులు సారంపల్లి మల్లారెడ్డి, రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు జూలకంటి రంగారెడ్డి, నంద్యాల నర్సింహ్మారెడ్డి, ప్రొఫెసర్ ఆరిబండి ప్రసాదరావు హాజరై స్వామినాథన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం టి.సాగర్ మాట్లాడుతూ.. 1960లో అధిక దిగుబడినిచ్చే గోధుమలు, వరి రకాలను అభివృద్ధి చేయడంలో, ప్రచారం చేయడంలో స్వామినాథన్ కీలక పాత్ర పోషించారని చెప్పారు. 2004లో జాతీయ కమిషన్ అధ్యక్షుడిగా స్వామినాథన్ పంటలకు కనీస మద్దతు ధర అందించాలని సిఫార్సు చేశారన్నారు. ఉత్పత్తి సమగ్ర వ్యయం 50 శాతానికి సమానంగా ఉండాలని చెప్పారన్నారు. చారిత్రాత్మకమైన రైతుల పోరాటంలో ఇది ఒక ముఖ్యమైన డిమాండ్‌గా మిగిలిపోయిందన్నారు. మోడీ ప్రభుత్వం హామీ ఇచ్చినప్పటికీ ఇంకా అమలు కాలేదన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా వారం రోజులపాటు సంస్మరణ సభలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు బొంతల చంద్రారెడ్డి, మూడు శోభన్, బొంతు రాంబాబు, మాదినేని రమేష్, నున్న నాగేశ్వరరావు, వి.వెంకటేశ్వర్లు, మాటూరి బాలరాజ్, కనకారెడ్డి, సోమయ్య, భూక్య చందు, మధుసూదన్ రెడ్డి, శెట్టి వెంకన్న, ఈసంపల్లి బాబు, వర్ణ వెంకటరెడ్డి, ఎం.శ్రీనివాస్, డి.బాల్ రెడ్డి, సత్తిరెడ్డి, యాదవ రెడ్డి, సారంపల్లి భాగ్యలక్ష్మి, చీరిక అలివేలు పాల్గొన్నారు.

IN THE COURT OF THE HON'BLE I ADDITIONAL DISTRICT AND SESSIONS JUDGE, YADADRI-BHONGIRI DISTRICT, AT:BHONGIRI
O.S.NO.27 OF 2023
BETWEEN:
GUGULOTHU JAGRAM And others ... PLAINTIFFS
A N D
K.KRUPAKAR REDDY And another ... DEFENDANTS
To
D-1 K.KRUPAKAR REDDY, S/o Dharma Reddy, Aged about 64 years, Occ: Business, R/o H.No.3-12-16/C, Ganesh Nagar, Ramanthapur, Hyderabad.
D-2 K.V.V.SATYANARAYANA REDDY, S/o Ramakrishna Reddy, Aged about 59 years, Occ: Business, R/o Plot No.12, Road No.6, Ramakrishna APTS, Habsiguda, Hyderabad.
D-3 KARRI LALITHA REDDY, W/o K.V.V.Satyanarayana Reddy, Aged about 52 years, Occ: Housewife, R/o Plot No.12, Road No.6, Ramakrishna APTS, Habsiguda, Hyderabad.
D-5 G.BHARATAMMA, W/o Sathi Reddy, Aged about 67 years, Occ: Housewife, R/o Karimguda Village, Keesara Mandal, Ranga Reddy District.
D-6 E.NEELIMA, W/o Janardhan Reddy, Aged about 44 years, Occ: Housewife, R/o H.No.3-12-16/C, Ganesh Nagar, Ramanthapur, Hyderabad.
NOTICE
The Plaintiffs had filed the above suit for Cancellation of Documents against the Defendants herein including you. The Hon'ble Court was pleased to order for publication of this notice for your appearance in the above suit and the matter is posted to 13.10.2023 at 10.30 a.m. and therefore you may appear before this Hon'ble Court either personally or through your authorized counsel or otherwise the matter will be adjudicated in due process of Law. Hence, this Notice.
[BY ORDER OF THE COURT]
Sd/- CHEEDELLA VENKAT RAMAN, RAMESH BHUPATHI, G.MOHANA SAI BABA, SURESH GOUD,
Advocates
H.No.2-2-647/182/A/32, 1ST Floor, Azam Complex, Shivam Road, Baghamberpet, Hyderabad-500 013.
Cell: 98480 21938

IN THE COURT OF THE HON'BLE I ADDITIONAL DISTRICT AND SESSIONS JUDGE,YADADRI-BHONGIRI DISTRICT, AT:BHONGIRI
O.S.NO.26 OF 2023
BETWEEN:
GUGULOTHU DEVSINGH And others ...PLAINTIFFS
A N D
K.KRUPAKAR REDDY And another ...DEFENDANTS
To
D-1 K.KRUPAKAR REDDY, S/o Dharma Reddy, Aged about 64 years, Occ: Business, R/o H.No.3-12-16/C, Ganesh Nagar, Ramanthapur, Hyderabad.
D-2 K.V.V.SATYANARAYANA REDDY, S/o Ramakrishna Reddy, Aged about 59 years, Occ: Business, R/o Plot No.12, Road No.6, Ramakrishna APTS, Habsiguda, Hyderabad.
D-3 KARRI LALITHA REDDY, W/o K.V.V.Satyanarayana Reddy, Aged about 52 years, Occ: Housewife, R/o Plot No.12, Road No.6, Ramakrishna APTS, Habsiguda, Hyderabad.
D-5 G.BHARATAMMA, W/o Sathi Reddy, Aged about 67 years, Occ: Housewife, R/o Karimguda Village, Keesara Mandal, Ranga Reddy District.
D-6 E.NEELIMA, W/o Janardhan Reddy, Aged about 44 years, Occ: Housewife, R/o H.No.3-12-16/C, Ganesh Nagar, Ramanthapur, Hyderabad.
NOTICE
The Plaintiffs had filed the above suit for Cancellation of Documents against the Defendants herein including you. The Hon'ble Court was pleased to order for publication of this notice for your appearance in the above suit and the matter is posted to 13.10.2023 at 10.30 a.m. and therefore you may appear before this Hon'ble Court either personally or through your authorized counsel or otherwise the matter will be adjudicated in due process of Law. Hence, this Notice.
[BY ORDER OF THE COURT]
Sd/-
CHEEDELLA VENKAT RAMAN, RAMESH BHUPATHI, G.MOHANA SAI BABA, SURESH GOUD,
Advocates
H.No.2-2-647/182/A/32, 1 ST Floor, Azam Complex, Shivam Road, Baghamberpet, Hyderabad – 500 013.
Cell: 98480 21938

ప్రతిపక్షాల దిమ్మతిరిగే మ్యానిఫెస్టో : హరీశ్‌రావు

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

రాష్ట్ర ప్రజలందరి మేలుకోరే శుభవార్త త్వరలోనే వింటారని, ప్రతిపక్షాలకు దిమ్మతిరిగే మ్యానిఫెస్టోను ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రకటించబోతున్నారని ఆర్థిక, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావు అన్నారు. విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డితో కలిసి హరీశ్‌రావు శుక్రవారం యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండల కేంద్రంలో 50 పడకల ఆస్పత్రి నూతన భవన నిర్మాణానికి, చెన్నకేశవ స్వామి ఆలయ పునర్నిర్మాణ పనులకు శంకుస్థాపన, సబ్ ట్రెజరీ కార్యాలయ భవనాన్ని ప్రారంభించారు. అనంతరం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సభలో మంత్రి హరీశ్‌రావు మాట్లాడుతూ.. ప్రభుత్వ ఆస్పత్రుల్లో నాణ్యమైన ఆధునిక వైద్య సేవలు అందిస్తున్నామన్నారు. రామన్నపేట మండల కేంద్రంలో 50 పడకల ఆస్పత్రికి మరో రూ.10 కోట్లు మంజూరు చేస్తూ మొత్తం 15 కోట్లతో ఆధునిక పరికరాల ఏర్పాట్లు చేస్తామని చెప్పారు. నకిరేకల్‌లో రూ.35 కోట్లతో వంద పడకల ఆస్పత్రి కడుతున్నామని, నల్లగొండ, సూర్యాపేటలో వైద్య కళాశాలలు ఏర్పాటు చేశామని తెలిపారు. సిఎం దృష్టికి తీసుకెళ్లి రామన్నపేట చెరువు పూడికతీతకు రూ.2 కోట్లు, కాలువల నిర్మాణానికి రూ.2 కోట్లు మంజూరు చేస్తామని చెప్పారు.

అలిశెట్టి కుటుంబానికి డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు కేటాయింపు

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

తెలంగాణ కవి, అలిశెట్టి ప్రభాకర్ కుటుంబానికి రాష్ట్రప్రభుత్వం అండగా నిలిచింది. ఆయన కుటుంబానికి సిఎం కెసిఆర్ ఆదేశాల మేరకు డబుల్ బెడ్‌రూం ఇల్లు కేటాయిస్తున్నట్టు మంత్రి కెటిఆర్ తెలిపారు. తన కవిత్వాన్ని నిర్భాగ్యుల గొంతుకగా మలచిన ప్రజాకవి అలిశెట్టి అని పేర్కొన్నారు. తెలంగాణ శ్రీ శ్రీగా అభిమానులు పిలుచుకునే అభ్యుదయ కవి అని కొనియాడారు. నాటి ఉమ్మడి కరీంనగర్ జిల్లా నేటి జగిత్యాల జిల్లాకు చెందిన అలిశెట్టి ప్రభాకర్ చిత్రకారుడుగా, ఫోటోగ్రాఫర్‌గా అభ్యుదయ కవిగా సమాజం కోసం నిరంతరం శ్రమించిన అలిశెట్టి కుటుంబానికి సహాయం అందించే చర్యలు చేపట్టాలని అధికారులను కెసిఆర్ ఆదేశించారని తెలిపారు. ఈ మేరకు అలిశెట్టి ప్రభాకర్ భార్య భాగ్యమ్మ పేరుతో అసీఫ్ నగర్‌లోని జియాగూడలో నిర్మించిన డబుల్ బెడ్‌రూం సముదాయంలో ఒకదానిని కేటాయిస్తూ, హైద్రాబాద్ జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు.

నా నియోజకవర్గానికి సిడిఎఫ్ నిధులు ఇవ్వడంలేదు

- హైకోర్టులో ములుగు ఎమ్మెల్యే సీతక్క పిటిషన్

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

ములుగు నియోజకవర్గానికి సిడిఎఫ్ నిధులు విడుదల చేయడం లేదంటూ కాంగ్రెస్ ఎమ్మెల్యే సీతక్క హైకోర్టును ఆశ్రయించారు. ఈ మేరకు ఆమె శుక్రవారం పిటిషన్ దాఖలు చేశారు. నిధుల మంజూరులో ప్రభుత్వం వివక్ష చూపుతోందని పేర్కొన్నారు. కాంగ్రెస్ ఎమ్మెల్యేగా ఉన్నందున తన నియోజకవర్గానికి నిధులు ఇవ్వడం లేదని.. సిడిఎఫ్ నిధుల మంజూరులో జిల్లా మంత్రి ప్రమేయం చట్ట విరుద్ధమన్నారు. జిల్లా మంత్రి ఆమోదంతో నిధులు మంజూరు చేయాలన్న జీవోను కొట్టేయాలని హైకోర్టుకు సీతక్క విజ్ఞప్తి చేశారు. సీతక్క పిటిషన్‌పై ప్రభుత్వానికి హైకోర్టు నోటీసులు జారీ చేసింది. కౌంటర్ దాఖలు చేయాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది. అనంతరం తదుపరి విచారణను హైకోర్టు అక్టోబర్ 9కి వాయిదా వేసింది.

పిడుగు పడి నలుగురు మృతి

- ఆదిలాబాద్, వరంగల్ జిల్లాల్లో భారీ వర్షం

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

ఉమ్మడి ఆదిలాబాద్, వరంగల్ జిల్లాల్లో శుక్రవారం వర్షంతోపాటు పిడుగులు పడడంతో నలుగురు ప్రాణాలు కోల్పోయారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. ఆదిలాబాద్ జిల్లా జైనథ్ మండలం గూడ గ్రామానికి చెందిన భార్యాభర్తలు యాసిన్(38), అప్సాన వ్యవసాయ పనులకు వెళ్లారు. మధ్యాహ్నం ఉరుములతో కూడి వర్షంతోపాటు పిడుగు పడింది. దీంతో యాసిన్ అక్కడికక్కడే చనిపోయారు. ఆయన భార్యకు తీవ్ర గాయాలయ్యాయి. ఆమెను వెంటనే 108లో రిమ్స్‌కు తరలించారు. రెండు ఎడ్లు సైతం మృత్యువాత పడినట్టు గ్రామ సర్పంచ్ తెలిపారు. మంచిర్యాల జిల్లా కోటపల్లి మండలం రొయ్యలపల్లి గ్రామానికి చెందిన రైతు రావుల రవీందర్ కౌలుకు తీసుకున్న పత్తి చేనులో పురుగుల మందు పిచికారీ చేసేందుకు వెళ్లారు. ఈ క్రమంలో వర్షంతోపాటు పిడుగు పడింది. దీంతో రవీందర్(25) అపస్మారక స్థితిలోకి వెళ్లారు. గ్రామస్తులు చెన్నూర్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలోనే మృతిచెందారు. రవీందర్‌కు భార్య, తల్లి ఉన్నారు. కుమురంభీం-ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండలం వెల్గి గ్రామ పంచాయతీ పరిధిలోని ఖేడేగాంకు చెందిన పద్మబాయి(32) పిడుగుపాటుకు చేనులోనే ప్రాణం కోల్పోయారు. ములుగు జిల్లా మంగపేట మండలంలోని కొత్తూరు మొట్లగూడెం పంచాయతీ పరిధిలోని బొమ్మాయిగూడెం గ్రామానికి చెందిన ఈసం పవన్ కళ్యాణ్(24) గురువారం రాత్రి మొక్కజొన్న చేనుకు కాపలా వెళ్లారు. భారీ వర్షం పడడంతో పవన్ ఇంటికి బయలుదేరగా మధ్యలో పిడుగు పడటంతో మృతిచెందారు.

కుషాయిగూడలో అతిపెద్ద నేషనల్ మార్ట్ ఏర్పాటు

హైదరాబాద్ : నగర కేంద్రంగా పని చేస్తోన్న 'నేషనల్ మార్ట్ - ఇండియా కా సూపర్ మార్కెట్,' హైదరాబాద్‌లోని కుషాయిగూడ సమీపంలోని నాగారంలో అతిపెద్ద స్టోర్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపింది. 40 వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఏర్పాటు చేసిన దీనిని శుక్రవారం లాంచనంగా ప్రారంభించింది. ఇక్కడ వినియోగదారులు ఒకేచోట వారికి కావాల్సిన ప్రతీది సులభంగా షాపింగ్ చేయవచ్చని నేషనల్ మార్ట్ వ్యవస్థాపకుడు యశ్ అగర్వాల్ పేర్కొన్నారు. తమ స్టోర్లలో 365 రోజుల పాటు ఆఫర్లను అందిస్తున్నామన్నారు. ఇది తమకు 6వ స్టోర్ అని తెలిపారు. ఈ ఏడాది మహబూబ్‌నగర్, ఆదిలాబాద్, నిజామాబాద్, మరికొన్ని చోట్ల కొత్త స్టోర్లను అందుబాటులోకి తేనున్నామన్నారు.

అధికారంలోకి వస్తే టిఎస్‌పిఎస్‌సి రద్దు

- బిఎస్‌పి రాష్ట్ర అధ్యక్షులు ప్రవీణ్ కుమార్

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

బిఎస్‌పి అధికారంలోకి వస్తే టిఎస్‌పిఎస్‌సి బోర్డును రద్దు చేస్తామని బిఎస్‌పి రాష్ట్ర అధ్యక్షులు ఆర్‌ఎస్ ప్రవీణ్ కుమార్ తెలిపారు. ఈ మేరకు శుక్రవారం ట్విటర్ వేదికగా స్పందించారు. టిఎస్‌పిఎస్‌సి చైర్మన్, సభ్యులపై సిబిఐ విచారణకు ఆదేశిస్తామని పేర్కొన్నారు. ప్రతి ఏడాది అన్ని ఉద్యోగాలకు జాబ్ క్యాలెండర్ ప్రకటిస్తామని తెలిపారు. పరీక్షా పేపర్లను లీక్ చేసి, రూ. వేల కోట్లకు అమ్ముకున్నారని విమర్శించారు. తద్వారా 35 లక్షల మంది నిరుద్యోగుల నోట్లో మట్టి కొట్టారని తెలిపారు. టిఎస్‌పిఎస్‌సి చైర్మన్ జనార్దన్ రెడ్డిని, సభ్యులను తక్షణమే బర్తరఫ్ చేయాలనీ, కొత్త బోర్డు సభ్యులను నియమించిన తర్వాతే టిఎస్‌పిఎస్‌సి పరీక్షలను నిర్వహించాలని డిమాండ్ చేశారు.

నిరుద్యోగుల జీవితాలతో ఆటలా?

- వైఎస్‌ఆర్‌టిపి అధ్యక్షులు వైఎస్ షర్మిల

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

30 లక్షల మంది నిరుద్యోగుల జీవితాలతో కెసిఆర్ ప్రభుత్వం ఆటలాడుకుంటోందని వైఎస్‌ఆర్‌టిపి అధ్యక్షులు వైఎస్ షర్మిల శుక్రవారం ఒక ప్రకటనలో విమర్శించారు. టిఎస్‌పిఎస్‌సి కమిషన్ చైర్మన్ ఇచ్చిన వివరణే ఇందుకు నిదర్శనమని తెలిపారు. గ్రూప్-1 పరీక్షలు ఎంత మంది రాశారో స్పష్టమైన లెక్క ప్రకటించకపోవటంలో అర్థమేంటని ప్రశ్నించారు. బయోమెట్రిక్ విధానం అమలు చేస్తే కమీషన్‌కి వచ్చిన నష్టమేంటో అర్థం కావడం లేదని పేర్కొన్నారు.

బాలుడి హత్య కేసులో దోషికి ఉరి శిక్ష

- మహబూబాబాద్ కోర్టు సంచలన తీర్పు
- బాధిత కుటుంబ సభ్యుల హర్షం
- పోలీసుల కృషి ప్రశంసనీయం : ఎస్‌పి చంద్రమోహన్

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

మహబూబాబాద్ జిల్లాలోని కృష్ణ కాలనీలో 9 ఏళ్ల బాలుడు కుసుమ దీక్షిత్‌రెడ్డి హత్య కేసులో జిల్లా కోర్టు సంచలన తీర్పు చెప్పింది. మందసాగర్‌కు జడ్జి పసుపులేటి చంద్రశేఖర్ ప్రసాద్ ఉరిశిక్ష విధించినట్టు జిల్లా ఎస్‌పి జి చంద్రమోహన్ తెలిపారు. శుక్రవారం మహబూబాబాద్ టౌన్ పోలిస్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఎస్‌పి వివరాలు వెల్లడించారు.

మహబూబాబాద్ మండలం శనిగపురం గ్రామానికి చెందిన మందసాగర్ పట్టణంలోని మూడు కోట్ల సెంటర్‌లో ఆటో మెకానిక్‌గా చేసేవాడు. ఈ నేపథ్యంలో మహబూబాబాద్ పట్టణంలోని కృష్ణ కాలనీలో ఉంటున్న జర్నలిస్ట్ కుసుమ రంజిత్‌రెడ్డి - వసంత దంపతుల కుమారుడు దీక్షిత్‌రెడ్డిని కిడ్నాప్ చేసి డబ్బులు డిమాండ్ చేసేందుకు ప్రణాళిక సిద్ధం చేసుకున్నాడు. 2020 అక్టోబర్ 18న సాయంత్రం ఐదు గంటల సమయంలో దీక్షిత్‌రెడ్డిని కిడ్నాప్ చేశాడు. సిసి కెమెరాలు లేని ప్రాంతం నుంచి వెళ్లి తాళ్ల పూసపల్లి వద్ద దానమయ్య గుట్టపైకి బాలున్ని తీసుకెళ్లాడు. అప్పటికే చీకటి పడుతుండగా బాలుడు భయపడి ఇంటికి వెళ్దామని చెప్పగా నిద్ర మాత్ర ఇచ్చాడు. మత్తులోకి జారుకోగానే బాలుని టీషర్ట్ విప్పి దాంతోనే ఉరేశాడు. అనంతరం పెట్రోల్ పోసి నిప్పంటించాడు. అదే రోజు రాత్రి 10.30గంటలకు బాలుడి తల్లిదండ్రులు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా ఎస్‌ఐ అరుణ్ కుమార్ మిస్సింగ్ కేసు నమోదు చేశారు. ఈ క్రమంలో నిందితుడు మందసాగర్ తన ఆనవాలు తెలియకుండా డింగ్ టోన్ అనే ఇతర దేశాలకు చెందిన యాప్‌ను ఉపయోగించి బాలుని తల్లిదండ్రులకు ఫోన్ చేశాడు. రూ 45 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశాడు. మళ్లీ మళ్లీ ఫోన్ చేస్తూ డబ్బులు ఇవ్వాలంటూ మూడ్రోజులపాటు హైడ్రామా సాగించాడు. దీంతో 21వ తేదీన రంజిత్‌రెడ్డి డబ్బులు, బంగారంతో మందసాగర్ చెప్పిన మూడుకోట్ల సెంటర్ వద్ద నిలబడ్డాడు. అక్కడ పోలీసు కూడా ఉండడం గమనించిన రంజిత్‌రెడ్డికి నిందుతుడు ఫోన్ చేసి పోలీసులకు ఎందుకు చెప్పావంటూ బెదిరించాడు. మళ్లీ సాయంత్రం వేరే వద్దకి రమ్మనగా అక్కడ కూడా పోలీసులను గమనించి నిందితుడు వెళ్లిపోయాడు. ఈ కేసులో వరంగల్ కమిషనరేట్ నుంచి హైదరాబాద్ డిజిపి కార్యాలయాన్ని సంప్రదించారు. ఇతర దేశాలకు చెందిన డింగ్ టోన్ యాప్ యాజమాన్యానికి ఫోన్ చేసి కాల్స్ రికార్డు ద్వారా నిందితుడు సాగర్‌ను గుర్తించి 22వ తేదీన అరెస్టు చేశారు. విచారించగా నేరం ఒప్పుకున్నాడు. నిందితుడిని కోర్టులో హాజరుపర్చగా పబ్లిక్ ప్రాసిక్యూటర్ చిలకమర్రి వెంకటేశ్వర్లు కేసు వాదించారు. చివరకు మందసాగర్‌కు జడ్జి ఉరిశిక్ష విధించారు. దీంతో బాలుని కుటుంబ సభ్యులు మానుకోటలో కోర్టు, పోలిస్‌స్టేషన్ ఎదుట బాణాసంచా కాల్చి హర్షం వ్యక్తం చేశారు. నిందితుని అరెస్టు చేయడంలో అప్పటి జిల్లా ఎస్‌పి కోటిరెడ్డి కీలక పాత్ర పోషించారని ఎస్‌పి చంద్రమోహన్ తెలిపారు. పోలీసులు చెప్పే విధంగా నడుచుకుంటే బాధితులకు న్యాయం జరుగుతుందని అన్నారు. కేసులో కీలక పాత్ర పోషించిన సిఐలు రవి కుమార్, సతీష్ ఎస్‌ఐలు అరుణ్ కుమార్, వెంకటాచారి, కోర్టు కానిస్టేబుల్ సంపత్ రెడ్డి, మోహన్, లింగయ్య తదితరులను అభినందించారు.

హంతకుడు సాగర్

అభివృద్ధి పనుల శంకుస్థాపనకు ప్రధాని రాక

- జి కిషన్‌రెడ్డి

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

వచ్చే నెల ఒకటో తేదీన రూ.543 కోట్లతో జక్లర్ నుంచి కృష్ణ కొత్త రైల్వే పనులకు శంకుస్థాన చేసేందుకు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ రాబోతున్నారనీ, మహబూబ్‌నగర్ జిల్లాలోని భూత్పూర్‌లో భారీ బహిరంగ సభను నిర్వహిస్తామని కేంద్ర మంత్రి, బిజెపి రాష్ట్ర అధ్యక్షులు జి కిషన్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం హైదరాబాద్‌లోని బిజెపి రాష్ట్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. మూడో తేదీన నిజామాబాద్‌లో బహిరంగ సభలో పాల్గొంటారన్నారు. రెండు రోజుల్లో మొత్తం రూ.13, 545 కోట్లను తెలంగాణకు అంకితం చేయనున్నారని తెలిపారు.

5న మెగా డెయిరీ ప్లాంట్ ప్రారంభం : తలసాని

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

తెలంగాణ విజయ డెయిరీకి చెందిన మెగా డెయిరీ ప్లాంట్‌ను అక్టోబర్ 5న ప్రారంభించనున్నట్లు మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలోని తన చాంబర్‌లో విజయ డెయిరీ బోర్డు సమావేశం శుక్రవారం జరిగింది. సమావేశంలో డెయిరీ చైర్మన్ సోమా భరత్ కుమార్ గుప్తా, పశుసంవర్ధక శాఖ స్పెషల్ చీఫ్ సెక్రెటరీ ఆధార్ సిన్హా, డెయిరీ అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. రంగారెడ్డి జిల్లా రావిర్యాల్ లో రూ.250 కోట్ల వ్యయంతో అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో 5 నుంచి 8 లక్షల లీటర్ల సామర్థ్యంతో మెగా డెయిరీని నిర్మించినట్లు వివరించారు. ప్రారంభోత్సవానికి అవసరమైన ఏర్పాట్లను త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. మార్కెటింగ్ వ్యవస్థను మరింత బలోపేతం చేయాలని, మరిన్ని విజయ ఉత్పత్తి కేంద్రాలను ఏర్పాటు చేసే దిశగా ప్రణాళికలను సిద్ధం చేయాలని పశు సంవర్ధక శాఖ స్పెషల్ చీఫ్ సెక్రెటరీ ఆధార సిన్హాను మంత్రి ఆదేశించారు.

సీనియర్ సబ్‌ఎడిటర్ గణేశ్ ఉద్యోగ విరమణ

ఘనంగా సత్కరించిన తమ్మినేని, సిజిఎం ప్రభాకర్

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

ప్రజాశక్తి, నవతెలంగాణ దిన పత్రికల్లో 33 ఏళ్లపాటు సుదీర్ఘంగా సేవలందించిన సీనియర్ సబ్ ఎడిటర్ మట్టపర్తి సత్య సాయిబాబా గణేశ్ శుక్రవారం ఉద్యోగ విరమణ చేశారు. ఈ సందర్భంగా హైదరాబాద్‌లోని ఎంహెచ్ భవన్‌లో నిర్వహించిన సభలో గణేశ్‌కు సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, సిజిఎం పి ప్రభాకర్ శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. అభ్యుదయ భావాలకు ప్రతీకలైన ప్రజాశక్తి, నవతెలంగాణ పత్రికలకే తన కెరీర్ మొత్తాన్ని అంకితం చేసిన గణేశ్ నేటి పాత్రికేయులు, ఉద్యోగులు, సిబ్బందికి ఆదర్శనీయులని ప్రశంసించారు. అనంతరం నిర్వహించిన అభినందన సభలో ఇన్‌ఛార్జి ఎడిటర్ రాంపల్లి రమేశ్ మాట్లాడుతూ పత్రికలో రాతలకు సంబంధించి సమగ్రత, స్పష్టత, సూటిదనం లోపిస్తే అది ఎవరు రాసినా, నిర్మొహమాటంగా ఆయన ఆ లోపాన్ని ఎత్తిచూపేవారని తెలిపారు. ఫీచర్స్ ఎడిటర్ కె ఆనందాచారి మాట్లాడుతూ గణేశ్‌ది నిర్మొహమాటంతో కూడిన నిక్కచ్చితత్వమని ప్రశంసించారు. అది పత్రిక నాణ్యతను, ప్రమాణాలను మెరుగు పరిచేదిగా ఉండేదని వివరించారు. ఉద్యోగ విరమణ తర్వాత ఆయన జీవితం ప్రశాంతంగా కొనసాగాలని ఆకాంక్షించారు. గణేశ్ మాట్లాడుతూ కార్మిక పక్షపాతి అయిన ప్రజాశక్తి దినపత్రికలో విజయవాడలో తాను 1990 మే ఒకటి చేరానని గుర్తు చేసుకున్నారు. ఆనాటి సంపాదకులు మోటూరు హన్మంతరావు దిశా నిర్దేశంలో పని చేయడం తాన అదృష్టంగా భావిస్తున్నానని చెప్పారు. తెలకపల్లి రవి, వి శ్రీనివాసరావు, ఎస్ వినయకుమార్, ఎస్ వీరయ్య సంపాదకలుగా ఉన్న కాలంతోపాటు ప్రస్తుత ఎడిటర్ ఆర్ సుధా భాస్కర్ మార్గదర్శనంలో పని చేయటం ద్వారా ఎన్నో విషయాలను నేర్చుకోగలిగానని చెప్పారు. తనకు సహకరించిన ప్రతీ ఒక్కరికీ ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా సీనియర్ ఫొటో జర్నలిస్టు కె.నరహరి, మఫిషియల్ ఇన్‌ఛార్జి జి వేణుమాధవ్, స్పెషల్ కరస్పాండెంట్ బి.బసవపున్నయ్య, సీనియర్ సబ్ ఎడిటర్ శశికళ, ఎడిట్ పేజీ ఇన్‌ఛార్జి అజయకుమార్ తదితరులు గణేశ్‌తో తమకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. స్టేట్ బ్యూరో చీఫ్ బి.వి.యన్.పద్మరాజు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో నవతెలంగాణ సిబ్బంది పాల్గొన్నారు.

కల్లుగీత కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

- కొత్త సొసైటీలు ఏర్పాటు చేయాలి
- 'నీరాకేఫ్' బిడ్డింగ్ నోటీసు ఉపసంహరించుకోవాలి
- టికెజికె ఎస్ రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తల డిమాండ్

ప్రజాశక్తి -హైదరాబాద్‌బ్యూరో

కల్లుగీత కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చాలని పలువురు వక్తలు డిమాండ్ చేశారు. మునుగోడు ఉప ఎన్నికలకు ముందు అధికారపార్టీ నిర్వహించిన గౌడ ఆత్మీయ సమ్మేళనంలో మంత్రి కె తారకరామారావు అనేక హామీలు ఇచ్చారనీ, ఇప్పటి వరకు వాటి అమలు మరిచారని విమర్శించారు. తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం (టికెజికెఎస్) ఆధ్వర్యంలో శుక్రవారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. టికెజికెఎస్ అధ్యక్షులు ఎంవి రమణ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు, గౌడ, కల్లుగీత సంఘాల సమన్వయ కమిటీ చైర్మన్ బాలగోని బాలరాజ్‌గౌడ్, అఖిల భారత గౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షులు వేములయ్య గౌడ్, గౌడ విద్యావంతుల వేదిక కార్యదర్శి వంగ రాములు, జై గౌడసేన జాతీయ అధ్యక్షులు ఎమ్ ఏడుకొండలు, గౌడ ఐక్యవేదిక అధ్యక్షులు కె ప్రభులింగంగౌడ్, జై గౌడ సంక్షేమ సంఘం అధ్యక్షులు బి మనోహర్‌గౌడ్, గౌడ ఐక్య సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు అంబాల నారాయణ గౌడ్, గౌడ కార్మిక వృత్తిదారుల సంఘం నాయకులు ఐలి వెంకన్న, శ్రీమాత గౌడసంఘం అధ్యక్షులు మామిడి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన నీరాకేఫ్ బిడ్డింగ్ (టెండర్లు) వేసే ప్రతిపాదన విరమించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కేఫ్ ఏర్పాటు చేసి ఐదు నెలలు కూడా కాకముందే, పర్యాటక శాఖ బిడ్డింగ్ కోసం నోటీసు ఇచ్చిందనీ, తక్షణం దాన్ని ఉపసంహరించుకోవాలని కోరారు. రాష్ట్రంలో కల్లుగీత కార్పొరేషన్ ఉందనీ, నీరా కేఫ్ నిర్వహణ బాధ్యతలను దానికి అప్పగించాలని డిమాండ్ చేశారు. టెండర్లు పిలిచి, నీరా కేఫ్‌ను ప్రయివేటుకు అప్పగించేందుకు ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. గీత కార్మికులకు ద్విచక్ర వాహనాలు ఇస్తామనీ, మద్యం దుకాణాల్లో 15 శాతం సొసైటీలకు ఇస్తామనీ, గీతన్న బంధు అమలు చేస్తామని ప్రభుత్వం వాగ్దానాలు ఇచ్చిందని గుర్తుచేశారు. వాటిలో ఏ ఒక్కటీ ఇప్పటి వరకు అమలు కాలేదన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో గీత కార్మిక సొసైటీలకు ఇచ్చిన భూములు అన్యాక్రాంతమవుతున్నాయనీ, వాటి రక్షణ కోసం కంచెలు నిర్మించాలని కోరారు. ప్రతి సొసైటీకి ఐదెకరాల భూమి ఇవ్వాలనే 560 జిఒను అమలు చేయాలనీ, హైబ్రీడ్ తాటి, జీలుగ, ఖర్జూర, ఈత చెట్లను అభివృద్ధి చేసి, సొసైటీలకు ఇవ్వాలని చెప్పారు. కల్లుగీత కార్మికులకు ఇస్తున్న పెన్షన్‌ను రూ. ఐదువేలకు పెంచాలనీ, బడ్జెట్‌లో కేటాయించిన రూ.30 కోట్లు విడుదల చేయాలని కోరారు. గౌడ కుల సభ్యులందరికీ సొసైటీల్లో సభ్యత్వం ఇవ్వాలనీ, కొత్త సొసైటీలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా 18 డిమాండ్లతో కూడిన ప్రతిపాదనను రౌండ్ టేబుల్ సమావేశం ఏకగ్రీవంగా ఆమోదించింది. కార్యక్రమంలో టికెజికెఎస్ రాష్ట్ర ఉపాధ్యక్ష, కార్యదర్శులు వి వెంకటనర్సయ్య, ఎస్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

రౌండ్‌టేబుల్ సమావేశంలో మాట్లాడుతున్న వక్తలు

గణేషుని నిమజ్జనం ప్రశాంతం

- శుక్రవారం రాత్రి వరకు కొనసాగిన శోభయాత్ర
- ఊపిరిపీల్చుకున్న పోలీసులు
- ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన ట్రై కమిషనర్లు

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

ప్రశాంత వాతావరణలో గణేష్ నిమజ్జనం పూర్తయింది. గురువారం ప్రారంభమైన ప్రధాన శోభయాత్ర శుక్రవారం సాయంత్రంకాల్లా పూర్తి కావడంతో పోలీసులు ఊపిరి పీల్చుకున్నారు. 12 రోజుల ప్రక్రియలో చెదురుమదురు ఘటనలు మినహా గణేష్ ఉత్సవాలు ప్రశాంత వాతారణంలో పూర్తయింది. 11రోజులపాటు భక్తుల చేత పూజలందుకున్న గణనాథుల నిమజ్జనం తుదిఘట్టానికి చేరుకోవడంతో పోలీసులు భారీ బందోబస్తును ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. గురువారం ప్రధాన నిమజ్జనం సందర్భంగా హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ మూడు కమిషనరేట్ల పరిధిల్లో దాదాపు 40వేల మందితో భద్రతను కట్టుదిట్టం చేశారు. గణేష్ నిమజ్జన ప్రధాన ర్యాలీ బాలాపూర్ నుంచి మొదలై, ఆలీయాబాద్ మీదుగా చార్మినార్, మధీనా, అఫ్జల్ గంజ్, ఎంజే మార్కెట్, ఆబిడ్స్, లిబర్టీ నుంచి ట్యాంక్ బండ్‌కు చేరుకుంది. 19కిలోమీటర్ల మేర శోభయాత్ర కొనసాగింది. ఖైరతాబాద్ వినాయకున్ని సైతం పోలీసులు అనుకున్న ప్రకారం శుక్రవారం మధ్యాహ్నం 1:30కల్లా ప్రక్రియను పూర్తి చేయగలిగారు. ఖైరతాబాద్ మహాగణపతి నిమజ్జనాన్ని తిలకించేందుకు నగరంతోపాటు ఇతర జిల్లాలు, రాష్ట్రాల నుంచి భారీ సంఖ్యలో ప్రజలు తరలి వచ్చారు.గురు, శుక్రవారం రెండు రోజులపాటు కోలాహలంగా కొనసాగింది. అయితే గణేష్ నిమజ్జనంలో రెండు వేర్వేరు ప్రమాదాల్లో ఇద్దరు మృతిచెందారు. సంజీవయ్య పార్కు వద్ద గణపతిని తీసుకెళ్తున్న సమయంలో కిషన్‌బాగ్‌కు చెందిన ప్రణీత్‌కుమార్ ప్రమాదవశాత్తు వాహనం కిందపడి మృతి చెందాడు. మరో ప్రమాదంలో నాలుగేళ్ల బాలుడు బషీర్‌బాగ్ ఫ్లైఓవర్ సమీపంలో వాహనం కిందపడి చనిపోయాడు. బెల్లంపల్లికి చెందిన రాజశేఖర్ కుమారుడు ఆయూష్ (4) వినాయక నిమజ్జనం చూసేందుకు కుటుంబసభ్యులతో కలిసి ట్యాంక్‌బండ్‌కు బయలుదేరాలు. బషీర్‌బాగ్ ఫ్లైఓవర్ వద్ద బైక్ అదుపు తపి వారంతా కిందపడడంతో ఆయూష్‌పై నుంచి మరో వాహనం వెళ్లింది. తీవ్ర గాయాలైన బాలున్ని నీలోఫర్ ఆస్పత్రికి తరలింగా చికిత్స పొందుతూ మృతి చెందాడు.

ఫలించిన వ్యూహాలు

నిమజ్జనం ప్రక్రియను ప్రశాంత వాతావరణంలో పూర్తి చేసేందుకు పోలీసులు అమలు చేసిన వ్యూహాలు ఫలించాయి. గణేష్ నిమజ్జనంపై ప్రత్యేక దృష్టి సారించిన పోలీసులు భారీ భద్రతను ఏర్పాటు చేశారు. ట్రాఫిక్ ఆంక్షలను అమలు చేశారు. సమస్యాత్మక ప్రాంతాలు, అత్యంత సమస్యాత్మక ప్రాంతాల్లో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశారు. మూడు కమిషనరేట్ల పోలీసులు అమలు చేసిన వ్యూహాలు ఫలించాయి. ప్రశాంత వాతావరణంలో శోభయాత్ర పూర్తి కావడంతో హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సివి ఆనంద్, రాచకొండ కమిషనర్ డీఎస్ చౌహాన్, సైబరాబాద్ కమిషనర్ స్టిఫెన్ రవీంద్ర నిర్వాహకులకు, నగరవాసులు, అధికారులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. నిమజ్జన కార్యక్రమంలో వాలెంటరీల పాత్రను ప్రశంసించారు.

చరిత్రలోనే ఇదే మొదటి సారీ...

ఖైరతాబాద్ వినాయకున్ని గురువారం మధ్యాహ్నం 1:30లోపు నిమజ్జనం చేయడం చరిత్రలోనే మొదటిసారని హైదరాబాద్ సిపి సివి ఆనంద్ తెలిపారు. నగరంలో ప్రశాంత వాతావరణంలో గణేష్ నిమజ్జన ప్రక్రియపూరైన సందర్భంగా శుక్రవారం సిపి మాట్లాడారు. ప్రశాంత వాతావరణంలో నిమజ్జనం పూర్తయ్యేందుకు సహకరించిన ప్రతి ఒక్కరికి సిపి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఖైరతాబాద్ వినాయుకుని పూజలు ఉదయం 6:30 గంటలకు మొదలయ్యాయని తెలిపారు. గణేష్ శోభయాత్ర నేపథ్యంలో గురువారం జరగాల్సి మిలాద్ జులూస్‌ను ముస్లీం సోదరులు వాయిదా వేయడం ప్రశంసనీయమన్నారు. పోలీసులు విజ్ఞప్తి మేరకు వారు వాయిదా వేశారని గుర్తు చేశారు. నగరంలో 50వేల నుంచి 60వేలవకు గణేష్ విగ్రహాలను ట్యాంక్‌బండ్‌లో నిమజ్జనం చేశారని తెలిపారు. ట్యాంక్‌బండ్‌తోపాటు ఇతర ప్రాంతాల్లో సైతం నిమజ్జనం కార్యక్రమం కొనసాగిందన్నారు. గతేడాదితో పోల్చితే ఈ సారీ 10 నుంచి 15 శాతం వినాయక విగ్రహాలను ఏర్పాటు చేశారని తెలిపారు. పోలీస్ అధికారులు, క్షేత్రస్థాయిలో సిబ్బంది 40గంటలకుపైగా నిరంతరం పనిచేశారని తెలిపారు.

సదస్సులో మాట్లాడుతున్న శివదాసన్

'ఇల్లు మా హక్కు' నినాదంతో ఉద్యమించాలి

- సిపిఎం రాజ్యసభ సభ్యులు శివదాసన్
- పస్రాలో భారీ ర్యాలీ.. సదస్సు

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

'ఇల్లు మా హక్కు' అనే నినాదంతో పేదలు ఉద్యమించాలని సిపిఎం రాజ్యసభ సభ్యుడు శివదాసన్ అన్నారు. ములుగు జిల్లా గోవిందరావుపేట మండలం పస్రా గ్రామంలో భూపోరాటం నేపథ్యంలో శుక్రవారం కుమ్మరి కొమురయ్య స్థూపం వద్ద నుంచి పిఎస్ఆర్ గార్డెన్ వరకు సిపిఎం ఆధ్వర్యంలో ద్విచక్ర వాహనాలతో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం గార్డెన్‌లో కడారి నాగరాజు అధ్యక్షతన 'గుడిసె వాసుల పోరాటాలు- పాలకుల వైఖరి' అంశంపై నిర్వహించిన సదస్సులో శివదాసన్ మాట్లాడారు. ప్రజలు హక్కులను సాధించుకోవడం కోసం ఐక్యంగా ఉద్యమించాలని చెప్పారు. ప్రభుత్వ భూమిలో గుడిసెలు వేసుకున్న వారికి సంపూర్ణ మద్దతు తెలిపారు. పేదలందరూ ఐక్యమై ఇల్లు నిర్మించి ఇచ్చేవరకు పోరాటం చేయాలని సూచించారు. ఒకపక్క పేదలు భూమికోసం, ఇంటి స్థలాల కోసం పోరాడుతుంటే.. వారిని ఆ భూముల నుంచి వెళ్లగొట్టేందుకు పాలకులు కుటిల యత్నాలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అయినా ప్రజలు వెనక్కి తగ్గకుండా భూములు సాధించుకోవాలని పిలుపునిచ్చారు. భూస్వాములకు, బడా పెట్టుబడుదారులకు, అంబానీ ఆదానీలకు వేల ఎకరాల భూమి కట్టపెడుతూ.. కోట్లాది రూపాయల రాయితీలు ఇస్తున్నారని చెప్పారు. అదే పేదలు గుడిసె కోసం జాగా అడిగితే విముఖ వ్యక్తం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కేరళలో సిపిఎం పాలనలో ఇళ్లు నిర్మించి ఇచ్చామని చెప్పారు. వ్యవసాయ కూలీలకు నెలకు రూ.1025 ఇస్తున్నామని, క్వింటాల్ వరి ధాన్యానికి రూ.3000, వ్యవసాయ కూలీలకు రోజువారి కనీస వేతనం రూ.600 ఇస్తున్నామని చెప్పారు. ఎర్రజెండా నాయకత్వంలో అందరూ హక్కులను సాధించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు జి నాగయ్య, రాష్ట్ర కమిటీ సభ్యులు సూడి కృష్ణారెడ్డి, జిల్లా కార్యదర్శి తుమ్మల వెంకటరెడ్డి, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బీరెడ్డి సాంబశివ, మండల కార్యదర్శి తీగల ఆగిరెడ్డి, నాయకులు చిట్టిబాబు, గొంది రాజేష్, ఎండీ దావుద్, సోమ మల్లారెడ్డి, అంబాల పోషాలు, ఐద్వా జిల్లా కార్యదర్శి కారం రజిత, ఉపాధ్యక్షులు మంచాల కవిత పాల్గొన్నారు.

ఉస్మానియా వైద్యునికి ఉత్తమ కార్డియాలజిస్ట్ అవార్డు

- 21 వేల హార్ట్ సర్జరీలు చేసిన డాక్టర్ సయ్యద్

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

ఉస్మానియా జనరల్ ఆస్పత్రి కార్డియాలజీ విభాగాధిపతి ప్రొఫెసర్ డాక్టర్ సయ్యద్ ఇమాముద్దీన్ 2023కు గాను ఉత్తమ కార్డియాలజిస్ట్‌గా అవార్డునందుకున్నారు. ప్రపంచ గుండె దినోత్సవం సందర్భంగా టిఐఎఫ్ అధ్యక్షులు డాక్టర్ రాజ్‌నారాయణ్ ముదిరాజ్ అధ్యక్షతన శుక్రవారం హైదరాబాద్ నాంపల్లిలోని ఇందిరా ప్రియదర్శినీ ప్రభుత్వ డిగ్రీ మహిళా కళాశాలలో ఈ అవార్డును అందజేశారు. అత్యధిక సర్జరీలు చేసి ఎంతో మందికి ప్రాణదానం చేసినందుకుగాను ఈ అవార్డును అందించినట్టు నిర్వాహకులు తెలిపారు.

ఈ సందర్భంగా డాక్టర్ సయ్యద్ ఇమాముద్దీన్, రిటైర్డ్ ఐఎఎస్ అధికారి డాక్టర్ ఎ.అశోక్, సీనియర్ కన్సల్టెంట్ ఇంటర్వెన్షనల్ కార్డియాలజిస్ట్ డాక్టర్ రాజీవ్ గార్గ్ మాట్లాడారు. ప్రపంచవ్యాప్తంగా అసాంక్రమిత వ్యాధుల కారణంగా సంభవిస్తున్న మరణాల్లో 30 శాతంపైగా గుండె సంబంధిత వ్యాధులతోనే జరుగుతున్నాయన్నారు. మంచి జీవనశైలి, ఆహారపు అలవాట్లను చేసుకోవాలనీ, దైనందిన చర్యల్లో వ్యాయమం తప్పనిసరిగా చేయాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో టిఐఎఫ్ ప్రధాన కార్యదర్శి మహమ్మద్ అక్తర్ అలీ, కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ డి వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు, లెక్చరర్లు, డాక్టర్లు కళాశాల ప్రాంగణంలో ప్రదర్శన నిర్వహించి అవగాహన కల్పించారు.

పోలింగ్ ఏర్పాట్లపై వీడియో కాన్ఫరెన్స్

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

రాష్ట్రంలో త్వరలో జరుగనున్న అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో.. అక్టోబర్ 3వ తేదీ నుండి 5వ తేదీ వరకు కేంద్ర ఎన్నికల సంఘం అధికారులు హైదరాబాద్‌లో పర్యటించనున్నారు. ఈ నేపథ్యంలో పోలీస్ శాఖ సన్నద్ధతపై శుక్రవారం డిజిపి అంజనీ కుమార్ సీనియర్ పోలీస్ అధికారులు, యూనిట్ అధికారులు, పోలీస్ కమిషనర్లు, జిల్లా పోలీస్ సూపరింటెండెంట్‌లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నిర్వహించిన ఈ సమీక్షా సమావేశంలో అడిషనల్ డీజీలు మహేష్ భగవత్, స్వాతి లక్రా, సంజయ్ కుమార్ జైన్‌లతోపాటు ఐజి రమేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా త్వరలో జరుగబోయే ఎన్నికలకు చేపట్టాల్సిన ఏర్పాట్లపై సిపిలు, ఎస్‌పిలు వివరించారు.

చిట్టి హృదయాలకు గట్టి మద్దతు

- గర్భస్థ చిన్నారుల గుండె లోపాలకు చికిత్స
- రెయిన్‌బో హాస్పిటల్స్ వైద్యుల ఘనత
- వేడుకగా వరల్డ్ హార్ట్ డే

ప్రజాశక్తి - హైదరాబాద్

చిట్టి హృదయాల లోపాలకు చికిత్సను అందిస్తూ.. వారిని విజేతలుగా నిలుపడంలో రెయిన్‌బో చిల్డ్రన్స్ హార్ట్ ఇన్‌స్ట్యూట్ వరుస విజయాలను సాధిస్తోందని ఆ హాస్పిటల్ వర్గాలు తెలిపాయి. వరల్డ్ హార్ట్ డే సందర్భంగా శుక్రవారం హైదరాబాద్‌లోని ఆ హాస్పిటల్‌లో ప్రత్యేక కార్యక్రమాని నిర్వహించింది. దీనికి పుట్టుకతో వచ్చే గుండె లోపాలను ఎదుర్కొని విజేతలుగా నిలిచిన లిటిల్ ఛాంపియన్స్‌ను హాజరుపర్చింది. విజయవంతంగా చికిత్స పొందిన 50 మంది పిల్లలు భౌతికంగా, వర్చువల్‌గా పాల్గొన్నారు. 110 పడకలు కలిగిన రెయిన్‌బో చిల్డ్రన్స్ హార్ట్ ఇన్‌స్ట్యూట్ సంవత్సరానికి సుమారు 700 కార్డియాక్ ప్రొసీజర్స్, 750కు పైగా కార్డియాక్ సర్జరీలను నిర్వహిస్తోందని ఆ హాస్పిటల్ పీడియాట్రిక్ కార్డియాలజీ సీనియర్ కన్సల్టెంట్ డాక్టర్ శ్వేతా బక్షి తెలిపారు. అదే విధంగా విదేశాల నుండి వస్తోన్న వందలాది మంది పిల్లల జీవితాలను రక్షించడంలో కీలకపాత్ర పోషిస్తున్నామన్నారు. "పుట్టుకతో వచ్చే గుండె వ్యాధులు, నిర్మాణాత్మక లోపం అని గుర్తించటం అవసరం. పిండ దశలోనే ఈ సమస్యను గుర్తించడం అత్యంత కీలకం. పిండ దశలోని శిశువు ప్రాణాలను కాపాడటంలో ఇది కీలక పాత్ర పోషిస్తుంది. పిండం దశలోనే గుర్తించబడిన కొన్ని గుండె జబ్బులకి, దీర్ఘకాలిక ఫాలో అప్ మినహా వైద్య లేదా శస్త్రచికిత్స జోక్యం అవసరం లేదు. కొన్ని సందర్భాల్లో శిశువు గర్భంలో ఉండగానే చికిత్స చేయవచ్చు. కాబట్టి.. పుట్టుకతో వచ్చే గుండె సమస్యలు కలిగి ఉన్న శిశువుల తల్లిదండ్రులు ఆశను కోల్పోవద్దు.. మేము పిల్లల జీవితాలను కాపాడేందుకు అవిశ్రాంతంగా కృషి చేస్తుంటాము." అని శ్వేతా బక్షి తెలిపారు. తాము ప్రతి నెలా సుమారు 200కు పైగా ఫిటెల్ ఎకో కార్డియోగ్రఫీలు నిర్వహిస్తుంటామని.. సంవత్సరానికి మొత్తం 2400 కంటే ఎక్కువ చికిత్సలు చేస్తున్నామని అన్నారు. ఆ పిల్లలు చక్కటి ఎదుగుదలతో, మంచి ఆరోగ్యంతో వృద్ధి చెందడం చూసి చాలా సంతోషిస్తున్నామన్నారు. రెయిన్‌బో చిల్డ్రన్స్ హార్ట్ ఇన్‌స్ట్యూట్ చీఫ్ కార్డియోథొరాసిక్ సర్జన్ డాక్టర్ చిన్న స్వామి రెడ్డి మాట్లాడుతూ.. "గుండె జబ్బులను ప్రాథమిక దశలోనే గుర్తిస్తే.. చాలా వరకూ పుట్టుకతో వచ్చే గుండె వైకల్యాలకు సమర్థవంతంగా చికిత్స చేయవచ్చు. కొన్ని సందర్భాల్లో శస్త్ర చికిత్సలు ప్రాణాలను కాపాడతాయి. శిశువు గర్భంలో ఉండగానే లోపాన్ని గుర్తించినట్లయితే.. అది జయవంతమైన చికిత్సను సులభతరం చేస్తుంది." అని అన్నారు. చిట్టి హృదయాలను రక్షించడం, మరింత ముందుకు వెళ్తూ పిల్లల జీవితాలను రక్షించడంలో రెయిన్‌బోతో చేతులు కలపడం తమకు సంతోషంగా ఉందని లారస్ ల్యాబ్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, సిఎఫ్ఓ వివి రవి కుమార్ అన్నారు. సంవత్సరానికి 50 సర్జరీలకు తమ మద్దతును అందిస్తామని తెలిపారు.